హదీసు 33 الحديث

# ఇస్లాంలో తీర్మానానికి పునాదులు

عَنْ ابْنِ عَبَّاسٍ (رضي الله عنهما) أَنَّ رَسُولَ اللَّهِ (ﷺ) قَالَ: "لَوْ يُعْطَى النَّاسُ بِدَعْوَاهُمْ لَادَّعَى رِجَالٌ أَمْوَالَ قَوْمٍ وَدِمَاءَهُمْ، وَلَكِنِ الْبَيِّنَةَ عَلَى الْمُدَّعِي، وَالْيَمِينَ عَلَى مَنْ أَنْكَرَ".

حَدِيثٌ حَسَنٌ، رَوَاهُ الْبَيْهَقِيّ [في "السنن" ١٠/٢٥٢]، وَغَيْرُهُ هَكَذَا، وَبَعْضُهُ فِي "الصَّحِيحَيْنِ".

## పదాల విశ్లేషణ

**لَوْ** 'లౌ'
అనే పదము యొక్క అర్థం: గనుక ఇది లేకుంటే గనుక అది లేదు. అనే షరతుతో వాడబడుతుంది..

**بِدَعْوَاهُمْ** 'బి దత్‌వాహుమ్' :
ఆధారము లేకుండా.

**اَلْبَيِّنَةُ** 'అల్ బయ్యినతు' :
(నా) : సత్యాన్ని వ్యక్తపరిచి భహిర్గతము చేసే నామము.

**اَلْمُدَّعِىْ** 'అల్ ముద్దయి' :
ఫిరియాదు దారు.

**اَلْمُدَّعَىْ عَلَيْهِ** 'అల్ ముద్దఅ అలైహి' :
ఆరోపణ దారుడు.

## అనువాదం

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (رضي الله عنهما) కథనం: దైవ ప్రవక్త (صلى الله عليه وسلم) అన్నారు: "ప్రజలకు వారి యొక్క దావా(వాదనా)ల ప్రకారంగా ఇవ్వబడేటట్లైతే, తప్పకుండా కొందరు వేరొకరి ఆస్తులకై, ప్రాణాలకై దావా చేసివేస్తారు. కనుక దావా చేసేవాడికి సాక్ష్యాధారం చూపవలసి వుంటుంది. మరి ఎవరైతే దాన్ని నిరాకరిస్తాడో అతను ప్రమాణం చేయవలసి వుంటుంది".

---

**పుస్తక సూచనలు**

బైహఖీ (హసన్)- 10/252.
ఇతరులు ఉల్లేఖించారు, మరి కొందరు సహీహైన్‌లో.

## హదీసు ప్రయోజనాలు

1. ధనమును, రక్తము (ప్రాణము) ను కాపాడుకోవాలని **'షరీఅత్'** ప్రోత్సాహిస్తుంది. దీనికి ఆధారం: 'ప్రజలకు వారి యొక్క దావా(వాదనా)ల ప్రకారంగా ఇవ్వబడేటట్లైతే, తప్పకుండా కొందరు వేరొకరి ఆస్తులకై, ప్రాణాలకై దావా చేసివేస్తారు.'
2. ముస్లిం సొమ్ము (ఇతరులు అన్యాయంగా తీసుకోవటం) **'హరాం'** చేయబడింది. కాకపోతే దాని హక్కుతో మాత్రం.(అదేమిటంటే బదులుగా, ఖిసాస్ పరంగా ఉంటే తీసుకోవచ్చు.)
3. దావా చేసేవాడికి సాక్ష్యాధారం చూపవలసి వుంటుంది. అతను నిరాకరించినప్పుడు ఎవరిపై నైతే దావా చేయబడుతుందో అతను ప్రమాణం చేయవలసి వుంటుంది.
4. దావా చేసేవాడి సాక్ష్యాధారాన్ని ఎవరిపై నైతే దావా చేయబడుతుందో అతనికంటే ముందు హక్కు కల్పించబడుతుంది ,
5. ప్రమాణం అనేది ఎక్కువ విలువ కలిగివుంటుంది వాదికుల్లో.
6. దౌర్జన్యము 'హరాం' (నిషిద్ధమైనది).